# నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా



బజార్‌హత్నూర్: ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్
- ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు, ఉద్యోగులు

తాంసి (తలమడుగు), డిసెంబర్ 7 : బోథ్ నియోజక వర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తెలిపారు. గురువారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను నేరడిగొండలో రుయ్యాడి రెడ్డి సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సన్మా నించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియో జకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని చెప్పారు. కార్యక్రమంలో రుయ్యాడి రెడ్డి సంఘం అధ్య క్షులు నిమ్మల సుదర్శన్ రెడ్డి, యువ నాయకులు చిన గోక ప్రకాష్ రెడ్డి, బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు నిట్టెడి గంగాధర్, మాజీ ఎంపీటీసీ బాదూర్ నర్సింలు, బీఆర్ఎస్ బీసీ సెల్ మండలాధ్యక్షులు కాల్వ మల్లేశ్ పాల్గొన్నారు.

**ఎమ్మెల్యేను కలిసిన నాయకులు**

తాంసి, డిసెంబర్ 7 : మండలంలోని బీఆర్ఎస్ నాయ కులు గురువారం నేరడిగొండలో ఎమ్మెల్యే అనిల్ జాద వ్‌ను కలిసి, మిఠాయిలు తినిపించి శాలువాలతో సన్మానిం చారు. ఇక్కడ ప్యాక్స్ వైస్ చైర్మన్ ధనుంజయ్, గ్రామ పటేల్ గంగారాం, మాధవ్ ఉత్తం పాల్గొన్నారు.

నేరడిగొండ, డిసెంబర్ 7 : బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అని ల్‌ను కలవడానికి నాయకులు, అభిమానులు, అధికారులు భారీగా తరలివచ్చారు. మండల కేంద్రంలోని ఆయన నివాసంలో కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛాలు, మొక్క లను అందించి శుభాకాంక్షలు తెలిపారు.

ఇచ్చోడ, డిసెంబర్ 7 : బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను నేరడిగొండలోని ఆయన నివాసంలో ఇచ్చోడ, సిరికొండ మండలాల నాయకులు కలిసి సత్కరించారు. మండలాధ్య క్షుడు కృష్ణారెడ్డి, ఎంపీపీ ప్రీతంరెడ్డి, ఎంపీటీసీ సుభాష్, ఉప సర్పంచ్ గణేశ్, శ్యాంరావ్, అశోక్ పాల్గొన్నారు.

బోథ్, డిసెంబర్ 7: బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్‌ను చింతల్‌బోరి ఎంపీటీసీ జాదవ్ సునీత, జాదవ్ రోహిదాస్ నేరడిగొండలోని ఎమ్మెల్యే నివాసంలో కలిసి సత్కరిం చారు. అలాగే పద్మశాలీ సంఘం నాయకులు కలిసి శాలు వాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మండలాధ్య క్షుడు ఆసాల సదాశివ్, గ్రామాధ్యక్షుడు సామల సంతోష్, నారాయణ, రాజేశ్వర్, ఎర్రన్న పాల్గొన్నారు.

సొనాల, డిసెంబర్ 7: బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ని బీఆర్ఎస్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సొనాల సర్పంచ్ సదానందం, చింతల్‌బోరి ఎంపీటీసీ సునీత-రోహిదాస్, నాయకులు నారాయణ, నరేందర్, ఈశ్వర్, సంతోష్, గణేశ్, రాము, విజయ్, కిరణ్, గుర్జాల్ సింగ్, ప్రదీప్, కృష్ణ, ఇందల్ సింగ్, గాంధీ ఉన్నారు.

బజార్‌హత్నూర్, డిసెంబర్ 7: ఎమ్మెల్యే జాదవ్ అనిల్ ను నేరడిగొండలో మండల బీఆర్ఎస్ నాయకులు, నెట్ క్యాంపు మాజీ డైరెక్టర్ చిల్కూరి భూమయ్య కలిసి శుభా కాంక్షలు తెలిపారు. ఇక్కడ నాయకులు భగత్ వినోద్, నరేందర్, ప్రేందాస్, వినోద్ పాల్గొన్నారు.

భీంపూర్, డిసెంబర్7: అంతర్గాం సర్పంచ్ బక్కి లలిత కుమారుడు, బీఆర్ఎస్ కార్యకర్త కపిల్‌యాదవ్ దీక్షను విర మించారు. అనిల్‌జాదవ్ గెలుపొందిన తరువాత తాను గ్రామానికి చెందిన ఐదుగురు పేదలను పుణ్యక్షేత్రం తీసు కెళ్తానని , గెలుపు వరకు పాదరక్షలు ధరించనని మొక్కు కున్నాడు. ఈ మేరకు పాదరక్షలు ధరించకుండానే గ్రామంలో ప్రచారం చేశాడు. గురువారం అనిల్‌జాదవ్‌ను కలిసిన తరువాత కపిల్ పాదరక్షలు వేసుకున్నాడు. అలాగే పుణ్యక్షేత్ర దర్శనం చేసుకుంటానని చెప్పారు.

## రాష్ట్రస్థాయి కరాటేలో ప్రతిభ

ఆదిలాబాద్ రూరల్, డిసెంబర్ 7 : నల్లగొండ జిల్లాలో నిర్వహించిన ఎస్జీఎఫ్ రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో జిల్లా క్రీడాకారిణి అనుష్క గైక్వాడ్ 58 కిలోల అండర్-17 పోటీల్లో స్వర్ణ పతకం సాధించినట్లు జిల్లా ఎస్జీఫ్ సెక్రటరీ కాంతారావ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమెకు డీఈవో ప్రణీత, డీవైఎస్‌వో వెంకటేశ్వర్లు, క్రీడా సంఘాల ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

## స్త్రీనిధిని సద్వినియోగం చేసుకోవాలి

జైనథ్, డిసెంబర్ 7: మహిళా సంఘాల సభ్యులు తీసుకున్న స్త్రీనిధి రుణాలను సద్వినియోగం చేసుకోవా లని స్త్రీనిధి బ్యాంకు రీజినల్ మేనేజర్ పూర్ణచందర్‌రావు సూచించారు. గురువారం సాంగ్వీలో స్త్రీనిధి రుణాల వసూలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ స్త్రీనిధి రుణాల కిస్తులు నెల నెలా చెల్లించి తిరిగి రుణాలను పొందాలన్నారు. స్త్రీనిధి రుణాలు కోడి పిల్లల పెంపకం, ఆటోలు, చిన్న వ్యాపారాలకు చేయూత నిస్తా యని చెప్పారు. కార్యక్రమంలో స్త్రీనిధి అసిస్టెంట్ మేనే జర్ సంతోష్, సీసీ లక్ష్మి, వీవోఏ సంతోష్ పాల్గొన్నారు.

## ముగిసిన జైనథ్ జాతర

జైనథ్, డిసెంబర్ 7 : నవంబర్ 24న ప్రారంభమైన శ్రీ లక్ష్మీనారాయణస్వామి బ్రహ్మోత్సవాలు గురువారం ముగిశాయి. ఈ సందర్భంగా స్వామివారి కల్యాణం, రథోత్సవంతోపాటు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. భక్తులు ధ్వజ స్తంభం వద్ద కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు.

## కేంద్రహోంమంత్రి హామీని నెరవేర్చాలి

ఎదులాపురం, డిసెంబర్ 7: కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా ఎన్నికల సభలో బీజేపీ అభ్యర్థిని గెలి పిస్తే సీసీఐని పునరుద్ధరిస్తామని ఇచ్చిన హామీని నెరవే ర్చాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు, జిల్లా ఇన్‌చార్జి బండారి రవికుమార్ డిమాండ్ చేశారు. గురువారం సీపీఎం కార్యాలయంలో ఆయన మాట్లాడారు. జిల్లా ప్రజలు ఎంపీ, ఎమ్మెల్యేగా బీజేపీ అభ్యర్థులను ఎన్ను కున్నందున పార్లమెంట్ సమావేశాల్లో సీసీఐని ప్రారం భిస్తూ నిర్ణయం తీసుకోవాలన్నారు. ఆదిలాబాద్ నుంచి ఆర్మూర్ వరకు రైల్వేలైన్, విమానాశ్రయం ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా కార్యదర్శి మల్లేశ్, కార్యదర్శివర్గ సభ్యులు లంకా రాఘవులు, కిరణ్, సచిన్, సీనియర్ నాయకుడు దత్తాత్రి, జిల్లా కమిటీ సభ్యులు కిష్టన్న, ఆశన్న, సురేందర్, మంజుల, గంగన్న ఉన్నారు.

## భక్తి మార్గాన్ని అలవర్చుకోవాలి

జైనథ్(బేల), డిసెంబర్ 7 : ప్రతి ఒక్కరూ భక్తి మార్గాన్ని అలవర్చుకోవాలని మాజీ మంత్రి జోగు రామన్న సూచించారు. గురువారం బేల మండలంలోని కొబ్బాయిలో సంత్ శ్రీ బాజీరావ్ బాబా సప్తాహం ముగింపు కార్యక్రమానికి జోగు రామన్న ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బాజీరావ్ బాబా బోధనలతో యువకులు పరివర్తనం చెంది సన్మార్గంలో నడుస్తున్నారని చెప్పారు. బేల, జైనథ్, ఆదిలాబాద్ మండలంలోని కొన్ని గ్రామాలు మద్యం, మాంసానికి దూరంగా ఉన్నాయని గుర్తు చేశారు. యువత వ్యసనాలకు దూరంగా ఉండి గ్రామాల అభివృద్ధికి తోడ్పాటునందించాలని కోరారు. కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ రౌత్ మనోహర్, నాయకులు గంభీర్ ఠాక్రే, సతీశ్‌పవార్, ప్రమోద్ రెడ్డి, తన్వీర్‌ఖాన్, భక్తులు పాల్గొన్నారు.



జోగు రామన్నను సన్మానిస్తున్న బాజీరావ్ బాబా భక్తులు

## సైనికుల కుటుంబాల సహాయానికి విరాళాలు ఇవ్వాలి

ఆదిలాబాద్ రూరల్/ఎదులాపురం, డిసెంబర్7: దేశ రక్షణకు అంకితమైన సైనికుల కుటుంబాల సహాయానికి విరాళాలు అందజేయాలని ఇన్‌చార్జి జిల్లా ప్రాంతీయ సైనిక సంక్షేమాధికారి వెంకటేశ్వర్లు కోరారు. గురువారం జిల్లా కేంద్రంలోని సైనిక సంక్షేమ కార్యాలయంలో సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎవరికి తోచి నంత సహాయం చేసి స్టిక్కర్ అతికించి డబ్బాలో వేయాల న్నారు. ఎన్‌సీసీ కెడెట్స్‌లు 6 జట్లుగా విడిపోయి పట్ట ణంలో ప్రధాన కూడలిలో తిరుగుతున్నారని తెలిపారు. ఇలా సేకరించిన డబ్బులను జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా అధికారుల సమక్షంలో వాటిని లెక్కించి డ్రాఫ్ట్(డీడీ) రూపంలో డైరెక్టర్ సైనిక్ వెల్ఫేర్ హైదరాబాద్ -82 పేరున పంపిస్తామన్నారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ కిశోర్, టైపిస్ట్ అహ్మద్ హుస్సేన్, 32 ఆంధ్ర బెటాలియన్ ఎస్‌సీసీ కెడెట్స్, మేజర్ కారుణ్య కాలాంజి, మాజీ సైని కుల అధ్యక్షుడు శంకర్‌దాస్, మజహర్ హుస్సేన్, దేవన్న, అశోక్, మాజీ సైనికులు ఉన్నారు.

## కైలాస్ టేకిడికి భక్తుల తాకిడి

బోథ్, డిసెంబర్ 7: నిగిని అటవీ ప్రాంతంలో కైలాస్ శిఖర గుట్టపై కొలువైన మహాదేవుని దర్శనానికి గురు వారం భక్తులు బారులు తీరారు. ఆలయ 21వ వార్షికో త్సంలో భాగంగా ఆలయ వ్యవస్థాపకుడు శ్రీసంత్ లింబాజీ మహరాజ్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. మహాలింగం, నంది, దేవతామూర్తుల విగ్రహాలకు అభిషే కాలు చేసి, పూలతో అలంకరించి, హారతి అనంతరం భక్తుల దర్శనానికి అనుమతిచ్చారు. గుట్ట కింది భాగంలో అన్నదానం ఏర్పాటు చేశారు. ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్, నిర్మల్ జిల్లా ముథోల్ ఎమ్మెల్యే రామా రావు పటేల్ దర్శించుకున్నారు. అనంతరం లింబాజీ మహరాజ్‌తో భేటీ అయ్యారు.

## అకాల వర్షంతో పంటలకు తీవ్రనష్టం

బోథ్, డిసెంబర్ 7: మండలంలో మూడు రోజులుగా కురు స్తున్న వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని అన్న దాతలు ఆందోళన చెందుతున్నారు. దూది, గింజల్లో నాణ్యత దెబ్బతిని తక్కువ ధరకు అమ్ముకునే పరిస్థితులు నెలకొనే ప్రమాదం ఉందని, కాయ దశలో ఉన్న కంది పంటకు నష్టం కలిగిస్తున్నదని పేర్కొంటున్నారు. కాయతొలుచు పురుగు వ్యాపించడంతో పూత రాలిపోతున్నదని ఆందోళన చెందుతు న్నారు. శనగ పంటలో పురుగు ఉధృతి అధికంగా ఉందన్నారు.

## పేదలకు విందు భోజనం

ఎదులాపురం,డిసెంబర్7: జిల్లా కేంద్రంలోని రియల్‌ఎస్టేట్ వ్యాపారి మదన్ కూతురు వివాహం గురువారం జరిగింది. ఈ సందర్భంగా బంధువు లతోపాటు పేదల కోసం ప్రత్యేకంగా విందు భోజనం తయారు చేయించారు. బెస్ట్ ఫ్రెండ్స్ హెల్ప్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్‌తో ఈ భోజనాన్ని పంపిణీ చేయించారు. కేఆర్కే కాల నీలో 300 కుటుంబాలకు భోజనాన్ని అందజేశారు.

## అమరవీరుల స్తూపం వద్ద స్మృతివనం ఏర్పాటు

ఎదులాపురం,డిసెంబర్7: సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ఇంద్ర వెల్లి మండలంలో నిర్మించిన అమరవీరుల స్తూపం వద్ద స్మృతివనం ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ రాహుల్‌రాజ్ గురువారం ఒక ప్రకటనతో తెలిపారు. స్మృతివనం ఏర్పాటుకు తీసుకోవాల్సిన చర్యలపై సంబం ధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు.

## జడ్పీటీసీ పదవికి రాజీనామా

నేరడిగొండ, డిసెంబర్ 7 : నేరడిగొండ జడ్పీటీసీ జాదవ్ అనిల్ తన పదవికి రాజీనామా చేశారు. గురువారం ఆదిలాబాద్‌లో కలెక్టర్ కార్యాల యంలో కలెక్టర్ రాహుల్‌రాజ్‌కు తన రాజీనామా పత్రాన్ని అందజేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా జాదవ్ అనిల్ విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తాను జడ్పీటీసీకి రాజీనామా చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

## కప్పర్ల యువకులకు అభినందనల వెల్లువ

తాంసి, డిసెంబర్ 7 : కప్పర్లలో స్థానిక యువకులు గ్రంథాలయ ఏర్పా టుకు పూనుకున్నారు. జిల్లా కేంద్రంలోని గ్రంథాలయానికి ఉదయాన్నే వెళ్లే చదువుకొని మళ్లీ తిరిగి గ్రామానికి రావడం ఇబ్బందిగా మారగా యువకులంతా ఏకమై గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, అధికారుల నుంచి విరాళాలు సేకరించి గ్రంథాలయ నిర్మాణం చేపట్టేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటి వరకు రూ.3 లక్షలు సేకరించినట్లు యువకులు తెలిపారు. నిర్మాణ దశలో ఉన్న గ్రంథాలయాన్ని చూసి యువకులను అభినందిస్తున్నారు.

## ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలి

నార్నూర్, డిసెంబర్7:ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య పర్యవేక్షకుడు చౌహాన్ చరణ్‌దాస్ విద్యార్థులకు సూచించారు. గురువారం మండలం కేంద్రంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత బాలిక పాఠశాలలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తూ, అవసరమైన వారికి మాత్రలు పంపిణీ చేశారు. హెచ్ఎం జాదవ్ విఠల్, ఆరోగ్య సహాయకుడు చౌహాన్ ఈశ్వర్, ఏఎన్ఎం జంగుబాయి ఉన్నారు.

## ప్రజాభవన్‌గా పేరు పెట్టడం హర్షణీయం

ఎదులాపురం, డిసెంబర్7: ప్రగతి భవన్‌కి జ్యోతిరావు పూలే ప్రజాభ వన్‌గా పేరు పెట్టడం హర్షణీయమని మాలి మహా సంఘం రాష్ట్ర అధ్య క్షుడు సుకుమార్ పెట్కూలే గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్య మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన రేవంత్ రెడ్డి ప్రగతి భవన్ పేరును పూలే ప్రజా భవన్‌గా మారుస్తున్నట్లు ప్రకటించడం సంతోషంగా ఉందన్నారు. సీఎంకు మాలి మహా సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## పులి బాధిత రైతులకు పరిహారం అందజేత

భీంపూర్, డిసెంబర్7: పిప్పల్‌కోటి, గొల్లగడ్ అడవుల్లో పెద్ద పులి దాడిలో గతంలో పశువులు మృత్యువాత పడిన విషయం తెలిసిందే. గురు వారం బాధిత రైతులు, పశుపోషకులకు తాంసి(కే), జైనథ్ మండలం కోర్టలో అటవీశాఖ అధికారులు పరిహారం డీడీలు అందజేశారు. ఎద్దులు, ఆవులు పులి బారిన పడి మృతి చెందగా వీటి తాలూకు పశుపోషకులు, రైతులు సురేశ్‌కు రూ.30 వేలు, ఎల్లన్నకు రూ.8వేలు, వసంత్‌రావుకు రూ.12 వేలు, ఆడె తులసికి రూ.7,500 డీడీలను అందజేశారు. ఇక్కడ ఎఫ్ఎస్‌వోలు గులాబ్, అహ్మద్‌ఖాన్ తదితరులున్నారు.

## ముగిసిన బోర్లకుంట జాతర

భీంపూర్, డిసెంబర్ 7: పిప్పల్‌కోటి, నిపాని శివార్లలోని బోర్లకుంట జాతర గురువారం ముగిసింది. దవల్‌మాలిక్ బాబాకు హిందూ, ముస్లింలు చాదర్, మలీద నైవేద్యాన్ని సమర్పించారు. జాతరలో పరిసర గ్రామాలతో పాటు మహారాష్ట్ర నుంచి జనం పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. సర్పంచులు కేమ ప్రమీల, కళ్యాణి, కరీం , వైస్ ఎంపీపీ గడ్డం లస్మన్న, నాయకులు షేక్ కాశీం, షేక్ రషీద్, షేక్ ఆరిఫ్, అఫ్రోజ్, నారాయణ, నిఖిల్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## విద్యుత్ షాక్‌తో ఆవు మృతి

ఆదిలాబాద్ రూరల్, డిసెంబర్ 7 : జిల్లాకేంద్రంలోని బీఎడ్ కళాశాల వెనుకభాగంలోని పొలంలో దుర్గానగర్ కాలనీకి చెందిన గదాయి పద్మా కర్ జెర్సీ ఆవు ఈ నెల 6న విద్యుత్ షాక్‌తో మృతి చెందింది. గురువారం ఆవుకు పంచనామా నిర్వహించారు. ఆవు విలువ రూ.75 వేలు ఉంటుం దని తెలిపారు. విద్యుత్ షాక్‌తోనే ఆవు మృతి చెందినట్లు పశువైద్యాధికారి డాక్టర్ దూద్‌రాం రాథోడ్ తెలిపారు. టీచర్స్ కాలనీకి చెందిన గంగారెడ్డి పొలంలో కరెంట్ తీగ తగిలి ఆవు మృతి చెందిందని ఆవు యజమాని ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రహమతుల్లా తెలిపారు.

## 10లోగా దరఖాస్తు చేసుకోవాలి

ఎదులాపురం, డిసెంబర్7: అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో దివ్యాంగులకు సేవలందించిన వారు ఈ నెల 10లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమాధికారి మిల్కా ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత గలవారు https:// forms.gle/ xhYL9pxhKADzHvtp9 ఆన్‌లైన్ లింక్ ద్వారా వివరాలను పంపిం చాలన్నారు. వివరాల కోసం వెబ్‌సైట్ wdsc.telangana.gov.in లో చూడాలని తెలిపారు.